విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
20-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 140

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## డిజిపి స్థాయి అధికారి రాసలీలలు

కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట

బయటపడ్డ వీడియోలు..విచారణకు ఆదేశం

**బెంగళూరు, ప్రభాత సూర్య :** డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో



## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా

బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి

**ఖమ్మం, ప్రభాత సూర్య :** రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు.



# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

- పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
- 8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
- కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
- మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు

- మిగతా 2వ పేజీలో





## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు సిట్ నోటీసులు

నేటు విచారణకు హాజరు కావాలని ఆదేశం

రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు

జూబ్లీహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలన్న సిట్

ప్రస్తుతం సిద్దిపేట పర్యటనలో ఉన్న హరీశ్ రావు

- మిగతా 2వ పేజీలో



# మేడారం మెరిసేలా

- కటుంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్
- ప్రభుత్వ సంకల్పం, అమ్మవార్ల దయతోనే వంద రోజుల్లో గద్దెల పునర్నిర్మాణం
- సమ్మక్క, సారలమ్మల గద్దెల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- వన దేవతలకు మొక్కుల చెల్లింపు
- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు




## రికార్డు స్థాయికి చేరిన పసిడి, వెండి

యూరప్ దేశాలపై కొత్త సుంకాలంటూ ట్రంప్ బెదిరింపులే ప్రధాన కారణం

ఎంసీఎక్స్ లో తులం బంగారం ధర రూ. 1.44 లక్షలకు చేరిన వైనం

రూ. 3 లక్షలు దాటిన కేజీ వెండి ధర

సురక్షిత పెట్టుబడిగా బంగారంలోకి భారీగా తరలివస్తున్న పెట్టుబడులు

2లో

## గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశాం

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం

తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి,ప్రభాత సూర్య :** ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు.



## బిజెపి నూతన అధ్యక్షుడుగా నితిన్ నబీన్

- నితిన్‌కు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవ ఎన్నిక
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది.

2లో

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు



- పలువురు ప్రముఖులతో వరుస భేటీలు
- వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు
- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో

## అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు



(మొదటి పేజీ తరువాయి)

## దావోస్‌కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

ఈ ఉదయం మేడారం వనదేవతల దర్శనం పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి... అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయల్దేరారు. ఐదు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించనున్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వ్యాపారానికి అనుకూల వాతావరణాన్ని గ్లోబల్ ఇన్వెస్టర్లకు వివరించనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారు. మేడారం అమ్మవార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ విదేశీ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## బిజెపి నూతన అధ్యక్షుడుగా నితిన్ నబీన్

పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరుమీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలించారు. భారతీయ జనతా పార్టీ కి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

భావోద్వేగ ప్రసంగం చేశారు.తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం.సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధఃకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

### ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి...నిజాబాద్‌కు ఉత్తమ్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ల్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అరబ్ అధ్యక్షుడు షేక్ రాక

ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷-టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు.ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది.



## గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమైయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచనలు అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు.

## డిజిపి స్థాయి అధికారి రాసలీలలు

(మొదటి పేజీ తరువాయి)

సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు సిట్ నోటీసులు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

## మేడారం మెరిసేలా

**ములుగు, ప్రభాత సూర్య :** మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం





**రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న**

**మంత్రి వాకిటి శ్రీహరి**

**ప్రభాత సూర్య ప్రతినిధి వనపర్తి:** వనపర్తి పట్టణంలోని స్థానిక దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేసేందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధ్యక్షతన ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా 2023-24, 2024-25 కి సంబంధించి 529 సంఘాలకు గానూ రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్ల కిందట కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 9న మొదటి సంతకం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ఫైల్ మీద చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు సారె పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా .. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని చెప్పారు. మహిళా సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి ఈ చీరలు చేరుతాయని తెలిపారు. 18 సంవత్సరాల



వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని సంకల్పంతో నేడు రాష్ట్రంలో అన్ని స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని నమ్మిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మహిళల ఉన్నతి కోసం ఎన్నో కార్యక్రమాలను తీసుకువస్తున్నారన్నారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి పేదవారి పిల్లలు సైతం ఉన్నత విద్య అభ్యసించాలని సకల సౌకర్యాలతో ఉన్నత వర్గాల పిల్లలు చదివే స్థాయి విద్యను అందజేయనుందని తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళలకు పావలా వడ్డీ రుణాన్ని తీసుకువచ్చారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం ద్వారా 75% సమస్యలను తీర్చగలిగామని చెప్పారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలని కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సమకూర్చే ఉన్నత బాధ్యతలను మహిళలకు అప్పచెప్పమన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు బస్సులను కొని ఆర్టీసీలో పెట్టడమే కాకుండా, స్వయంగా పెట్రోల్ పంపు లను సైతం ప్రారంభిస్తున్నారన్నారు. వనపర్తి లో రూ. 5 కోట్లతో మహిళా సంఘాలకు భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి పట్టణంలో 60 కోట్ల రూపాయలతో గల్లి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఆరోగ్య సేవలను రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచామన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు బ్యాంకుల్లో పిలిచి మరి రుణాలు ఇస్తున్నారని తెలిపారు. మహిళల కోసం అత్యధిక సంక్షేమ పథకాలను కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేద మహిళ పేరుమీద ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని లక్ష్యంతో వనపర్తి లో రూ. 1.60 కోట్ల వడ్డీ లేని రుణాలను ఈరోజు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఇందిరమ్మ క్యాంటీన్లతోపాటు, ఇతర వ్యాపార రంగాల్లో ముందుకెళుతున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా నేడు వనపర్తి పురపాలికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్ మాజీ కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి మహిళా నాయకురాలు ధనలక్ష్మి ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా మార్చాలని ముఖ్యమంత్రి కి రాచప్ప సమితి వినతి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి19, (ప్రభాత సూర్య):** యాదాద్రి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా మార్చాలని రాచకొండ చారిత్రక,పర్యావరణ,పర్యాటక,పరి రక్షణ సమితి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు సమితి ప్రధాన సలహా దారులు డాక్టర్ అంజి రెడ్డి కడారు రాచ కొండ చారిత్రక అంశం కలిగివున్న దృష్ట్యా రాచకొండ పోలీస్ కమిషనరేట్ మార్చడం దురదృష్టకర మని ప్రజలు భావిస్తున్నారని,పది సంవత్సరాలు నిర్ణయాత్మక చర్యలు మన్ననలు పొందిందని,ఇప్పటికైనా కనీసం యాదాద్రి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ను రాచకొండ పోలీస్ సూపరింటెండెంట్ ఆఫ్ గా మార్చాలని ముఖ్యమంత్రి నీ వారు కోరారు. రాచకొండ దొర ల కోట కాదని,రేచర్ల పద్మ వంశీయులు కాకతీయ రాజులకు,సైన్యాధిపతులు గా,రాజా మూడవ సింగ భూపాలుడు రాచకొండను వారి వంశీయులు రాచకొండ ను రాజధాని గా చేసుకొని 120 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలించారు. భువనగిరి, రాచకొండదేవరకొండ,ఆమన గల్లు దొరల కోటలు కావని వివరించారు. రాచకొండ ను పర్యాటక కేంద్రంగా చేయలేక బ్రస్టు పట్టించారని,టూరిజం శాఖ మంత్రి గా పని చేసిన జి.కిషన్ రెడ్డి అభివృద్ధి చేస్తాను అని మొండి చెయ్యి చూపారు. రాచకొండ ప్రకృతి పరంగా పర్యాటకానికి అనువైనదని వారు పేర్కొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్-ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,జనవరి 19( ప్రభాత సూర్య ):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు గోశిక శ్రీనివాసులు కు 60,000 రూపాయల చెక్కు ను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డ్ మెంబర్ సురపల్లి వెంకటేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు గౌడ్, ఎండి హర్షద్, హాశం, సాదక్ ఖురేషియా, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ లో రేణుక ఎల్లమ్మ దేవస్థానం ధ్వజ స్తంభంకు రొక్కం భీం రెడ్డి విరాళం



**తుర్కయంజాల్,జనవరి 19, ప్రభాత సూర్య::** తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కాశం గుట్ట వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం లో ఏర్పాటు చేయనున్న ధ్వజ స్తంభం కొరకు బీఆరచవతీచస్ నాయకులు రొక్కం భీం రెడ్డి, రొక్కం శేఖర్ రెడ్డి లు రూ. 4లక్షలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంత లభిస్తుందని అన్నారు. తుర్కయంజాల్ ప్రజలకు ఎల్లప్పుడూ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మేతరి స్వామి,మేతరి అంజయ్య,చెక్క మల్లయ్య,మేతరి అశోక్,హరి తదితరులు పాల్గొన్నారు.



## ఐనోల్ మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు జనవరి 19ప్రభాత సూర్య:** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని ఐనోలు గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతరలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు ప్రతికలని అన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ వినాయక్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



## చెరువులు,కుంటలను అక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం

**అబ్దుల్లాపూర్ మెట్ మండల ఇరిగేషన్ ఏఈ శ్రీవాణి**



తుర్కయంజాల్,జనవరి 19, ప్రభాత సూర్య: చెరువులు,కుంటలను ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అబ్దుల్లాపూర్ మెట్ మండల ఇరిగేషన్ ఏఈ శ్రీవాణి అన్నారు. తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని మన్నెగూడ రెవెన్యూ గంగరాయి చెరువును ఆక్రమించి కొందరు వ్యక్తులు లేఔట్ చేశారు. ఈ విషయమై ఫిర్యాదు అందడంతో సోమవారం ఇరిగేషన్ ఏఈ శ్రీవాణి వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహులు తో కలిసి గంగరాయి చెరువు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ శ్రీవాణి మాట్లాడుతూ.. మన్నెగూడ రెవెన్యూ గంగరాయి చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లను పూర్తి స్థాయిలో ఆక్రమించి మట్టిని నింపి చదును చేశారన్నారు. చెరువులు, కుంటలను ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువులు, కుంటల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం గంగారాయి చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ హద్దులను గుర్తించి తాత్కాలికంగా రాళ్ళతో గుర్తులను ఏర్పాటు చేశారు.

## దేవాలయాల భద్రతకు చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్:** తెలంగాణ భజరంగ్ సేన ఆధ్వర్యంలో కాచిగూడలోని జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రతిభావంతుడైన యువకుడు ఈషాన్ గణేష్ యెల్దేను భజరంగ్ సేన నేతలు ఘనంగా సత్కరించారు. ఔరోరా యూనివర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఈషాన్, "మిస్టర్ టీన్ ఆఫ్ సౌత్ ఇండియా -- ఫస్ట్ రన్నర్ అప్" అవార్డు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన సందర్భంగా భజరంగ్ సేన నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు.

**కాకినాడ జిల్లాలోని 2 టౌన్ సీఐ అప్పల నాయుడుని మర్యాదపూర్వకంగా**

## కలిసిన పిఎస్ఆర్ లా కళాశాల విద్యార్థులు



కాకినాడ, జనవరి 19(ప్రభాత సూర్య): కాకినాడ జిల్లాలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్, సిఐ అప్పల నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన పిఎస్ఆర్ లా కళాశాల విద్యార్థులు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, లా సిలబస్ లో భాగంగా, కాకినాడ 2 టౌన్ లో సీఐ అప్పల నాయుడు, ఎస్సై బుచ్చి బాబు,హెడ్ కానిస్టేబుల్ శేష రావు , విద్యార్థులకు, న్యాయ శాస్త్రానికి సంబంధించిన పలు, సైబర్ నేరాలపై, కీలక అంశాల మీద అవగాహన కల్పించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు, శ్రీ మహాలక్ష్మి, యజ్ఞ చంద్రిక, బాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

### తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల రెడ్డి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు భవన నిర్మాణానికి నేలకొండపల్లి మండల కేంద్రంలో స్థలం కేటాయించాలని ఎలక్ట్రీషియన్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న నేలకొండపల్లి శ్రీకర్ గార్డెన్ ఫంక్షన్ హాలుల్లో మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు నేలకొండపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణానికి 200 గజాల భూమిని ప్రభుత్వం కేటాయించాలని ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ఈఎసచవతీతీచ సౌకర్యం వర్తింప చేయాలని కోరారు. ప్రైవేట్ ఎలక్ట్రిషియన్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు వంటి వాటిల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కమిటీ నూతన అధ్యక్షుడు గా షేక్ నాగుల్ మీరా మండల ప్రధాన కార్యదర్శి అమరగాని వీరస్వామి ఉపాధ్యక్షుడుగా గంజికుంట్ల స్వామి కోశాధికారిగా దేవరపల్లి భూపతి రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ నేలకొండపల్లి నూతన మండల అధ్యక్షుడు నాగుల్ మీరా మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సిహెచ్ బాలస్వామి యంఎ మజీద్ టి.శ్రావణ్ కుమార్ కామేపల్లి మండల అధ్యక్షులు సురేష్ తల్లాడ మండల అధ్యక్షులు నాగుల్ మీరా నేలకొండపల్లి మండల నాయకులు వీసం శ్రీనివాసరావు చిట్టా సైదారెడ్డి షేక్ మధార్ సాహెబ్ చేజెర్ల వెంకటేష్ చెరువుమాదరం దేవరాజు కళ్ళెం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జె.పి నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు పాల్గొన్న ప్రముఖులు..



**మియాపూర్ ప్రభాత సూర్య :** తెలుగు వారి ఆరాధ్య దైవం, కారణ జన్ముడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని జెపి నగర్ లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు , జెపి నగర్ అధ్యక్షులు మోహన్ రావు , ఈశ్వర్ , దొప్పలపూడి రవి కృష్ణ , నాయుడు, అప్పారావు, శేషగిరి రావు, మరియు మియాపూర్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలతో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లు కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ముక్కాముల బేబీ సరోజిని దశదిన ఖర్మ కార్యా క్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్కాముల బేబీ సరోజిని ఇటీవల నిర్యాణం చెందారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్టేట్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికిశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , బాలింగ్ యాదగిరి గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,వెంకటేశ్వరరావు, మహేందర్ ముదిరాజ్ , నాని, వంశీ, గోకినేపల్లి రమేష్, వినోద్, వినయ్ తదితరులు, అలాగే కుటుంబ సభ్యులు బాబ్జీ , వల్లభనేని సత్యనారాయణ , సుధీర్ బాబు కలిసి మియాపూర్ ఎసచవతీతీచర్ ఎస్టేట్స్ ను సందర్శించి, పటానికి నివాళులు అర్పించారు.శోకతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలిచారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, శాంతి, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ముక్కాముల బేబీ సరోజిని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.







# కొత్త సర్పంచులకు 'పాలనా' పాఠాలు

### నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మేలగాలి

### ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ప్రభాత సూర్య ప్రతినిధి వనపర్తి:** వనపర్తి మండలం రాజపేట శివారులో ఉన్న వైటీసీ భవనంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా కలెక్టర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచులకు కలెక్టర్ శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల్లో బాధ్యతాయుతంగా మెలిగి ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులకు తమ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ శిక్షణ శిబిరాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పంచాయతీరాజ్ చట్టంలో ఉన్న అన్ని కీలక అంశాలను సర్పంచులు శిక్షణలో తెలుసుకోవాలని సర్పంచులకు ఐదు సంవత్సరాల పదవీకాలం ఉంటుందని, ఈ ఐదు సంవత్సరాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచులందరూ తమ విధుల్ని తెలుసుకొని సమర్థవంతంగా పనిచేయాలని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం తాను సర్పంచులకు ఎప్పుడు సహకరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా ఇదివరకు సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వారితో కొంతసేపు నూతన సర్పంచులకు అనుభవాలను పంచుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. గతంలో వారు సర్పంచులుగా ఉన్న సమయంలో చేసిన మంచి పనుల గురించి, విధుల పట్ల వారికున్న అవగాహన గురించి తోటి వారితో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఓ తరుణ్, డిఎల్పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ అహంకారి,అజ్ఞాని,అబద్ధాల కోరువి

### సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానంగా ఉంది

### బి.ఆర్.ఎస్ పార్టీతో పెట్టుకున్న మహామహులు మట్టికొట్టుకుపోయారు.

### జిల్లాల జోలికొస్తే ప్రజలు నాలుకలు కోస్తారు. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రం లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో బి.ఆర్.ఎస్ ముఖ్యనాయకులతో కలసి పత్రికా సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్‌రెడ్డి నాయకుడని, ఆయన తన అజ్ఞానాన్ని కప్పి పుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నేతలను తిడుతున్నారని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మెలు కూల్చండి అని పిలుపునివ్వడం సంఘవిద్రోహ శక్తులు చేసే పని వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రికి చట్టం తెలియకపోవచ్చు.ఆయన ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే నడవదు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేరపూరితమైనవి.అహంకారపు మాటలు. సీఎం పదవీకి కళంకం తెచ్చే విధంగా మాట్లాడుతున్నారు.హామీల అమలు చేయమంటే ఓడగొట్టిన,నడుము ఇరగ్గొట్టిన అని మాట్లాడుతున్నాడు.దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అడ్రస్ లేదు. అని గుర్తు పెట్టుకో దేశంలో రెండు మూడు సార్లు వరుసగా ఓడిపోయింది కాంగ్రెస్ పార్టీ. సీఎం రేవంత్ కి మానసిక వైఖల్యం వచ్చిందేమో అని అనుమానం ఉంది. పది మంది కాంగ్రెస్ లో చేరారు అని లోకమంతా తెలిసిన విషయమే వారిని రాజీనామా చేయించి పోటీ చేయించండి అన్నారు మేము కట్టిన వాటికి రిబ్బన్ లు కట్ చేస్తున్నారు.రెండు జాతీయ పార్టీలను తట్టుకొని రెండు సార్లు గెలిచి,మూడోసారి 1.8% ఓట్ల తేడాతో ఓడిపోయినం.ముప్పై ఏండ్లలో కాంగ్రెస్, టీడీపీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం పెట్టిన 2700 వేల కోట్లు మాత్రమే.రెండున్నర ఏండ్ల కాలంలో మూడున్నర వేల కోట్లు ఖర్చు పెట్టీ నీళ్ళు ఇచ్చినాం.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు 32000 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినం. 27000 కోట్లు బిల్లులు కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చింది అని తెలిపారు.కాంగ్రెస్ ఐదువేల కోట్ల రూపాయల బిల్లులు మాత్రమే ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం పనులు మాత్రం చేయడం లేదు అని అన్నారు.కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ తెలంగాణ ప్రజల పక్షాన నిలవలేదు కాబట్టే ఇక్కడ కనుమరుగు అయింది అని తెలిపారు.నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో రైతు భరోసా గురించి మాట్లాడలేదు.యాసంగి స్టార్ట్ అయి నెల రోజులు అయింది.శాటిలైట్ సర్వే పేరుతో ఎగ్గొట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారు.బోనస్ కొంతమందికి ఇచ్చి ఎగ్గొట్టారు.ప్రజలకు ఇది అర్థం అయినపుడు ఇవేవీ కాపాడలేవు అని అన్నారు.జిల్లాలు ఏర్పడి పదో సంవత్సరం నడుస్తుంది.పాలన ప్రజలకు చేరువైంది ప్రజలు అలవాటు పడ్డారు.

**మన కలెక్టరేట్ లు ఉన్నట్లు ఇతర రాష్ట్రలో సచివాలయాలు కూడా లేవు.జిల్లాలు ఎట్లా తీసేస్తావ్ అని చిన్నా రెడ్డి మాట్లాడాలి కదా?**

సీఎం వనపర్తి పేరు పెట్టీ మాట్లాడితే క్యాబినెట్ లో ఉండి మాట్లాడకపోతే ఎలా పార్టీ లకు అతీతంగా ప్రజలు ఆందోళన చేస్తారు అని గుర్తు పెట్టుకో. కూలగొట్టుడు ఎవరైనాచేస్తారు..కట్టడం నేర్చుకోవాలి. భవిష్యత్తు తెలంగాణ కోసం గొప్ప నిర్మాణాలు చేయడానికి నీకు విజన్ లేదు.ఎన్నికల్లో ప్రచారంలో జిల్లాలు తీసేస్తా అని చెప్పినవా. ప్రజలు నాలుకలు కోస్తారు జిల్లాల జోలికి వస్తే.మీ బుద్ధి లేని ఆలోచనలు విరమించుకోండి.ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయి.ప్రజలు అర్థం చేసుకోవాలి చాలా గంభీరమైన విషయం. మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జిల్లాల రద్దుకు అధికారం ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వా లని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ చైర్మన్లు బి.లక్ష్మయ్య,రమేష్ గౌడ్,కరుణశ్రీ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ జెడ్.పి.టి. సిలు రఘుపతిరెడ్డి, భీమన్న, మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్, జగదీశ్వర్ రెడ్డి, కురుమూర్తి యాదవ్, గంధం. పరంజ్యోతి, కె.మాణిక్యం, వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, నాగమ్మ,జ్యోతి,సయ్యద్.జమీల్, ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, మంద.రాము,నందిమల్ల. సుబ్బు,అలీమ్, తదితరులు ఉన్నారు.

# మియాపూర్ లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు..

### పాల్గొన్న ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , టీం సభ్యులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**.తెలుగు వారి గుండె చప్పుడు, విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మియాపూర్ హైటెన్షన్ లైన్ రోడ్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రియతమ నాయకుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో పాటు హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు ల తో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభ ఈనెల 25 న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు



**భువనగిరి, జనవరి 19( ప్రభాత సూర్య):** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి " పోస్టర్ " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి పాల్గొని మాట్లాడుతూ బిజెపి మనువాద పాలనలో రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి , వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి , మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవలకు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

### ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్

### భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**చౌటుప్పల్ జనవరి 19(ప్రభాత సూర్య):** ఆధ్యాత్మిక కార్యకలాపాలకు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగదిండ్ల అశోక్ అన్నారు,పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన మోక్ష లింగేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, అడగగానే షెడ్డు నిర్మించేందుకు ముందుకు వచ్చిన ఇ ఎల్ వి ఫౌండేషన్ ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ఇ ఎల్ వి ఫౌండేషన్ కేవలం ఆధ్యాత్మిక రంగంలోనే కాకుండా, విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో కూడా పేదలకు అండగా ఉంటుందని తెలిపారు, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు,దైవ కార్యాల్లో భాగస్వాములు కావడం వల్ల లభించే తృప్తి మరెక్కడా దొరకదన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి





### మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి


### మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్.జనవరి 19. ప్రభాత సూర్య :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణ సహకారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బి.ఆర్.కె ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ స్వయం సహాయక మహిళా సంఘాలచే సమావేశం ఏర్పాటు కార్యక్రమమును నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 591 మహిళ సంఘాలకు రూ. 1,28,11,337 రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే 451సంఘాలకు గాను 33 కోట్ల 25 లక్షల రూపాయలను వివిధ పథకాల ద్వారా వివిధ బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... మహిళలు ఋణాలు తీసుకొని స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కమీషనర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, డైరెక్టర్ నిరంజన్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, డి.అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, కవిత,టీఎంసీ, ఆర్పీలు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయం అందించడమే ఇ ఎల్ వి ఫౌండేషన్ లక్ష్యం

### ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్

### మల్లికార్జున నగర్ కాలనీలో బోరుబావి ఏర్పాటు



**చౌటుప్పల్, జనవరి 19(ప్రభాత సూర్య):** పేద ప్రజల అవసరాలను గుర్తించి వారికి సహాయం అందించడమే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ లక్ష్యమని ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లికార్జున నగర్? కాలనీలోని మందుల కుల సంక్షేమ సంఘం విన్నపం మేరకు ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆదేశానుసారం సోమవారం ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ పూజా కార్యక్రమాలు నిర్వహించి బోరు బావి పనులను ప్రారంభించారు. కాగా తక్షణమే స్పందించి బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించినందుకు మందుల కుల సంక్షేమ సంఘం నాయకులు,స్థానిక ప్రజలు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాలనీ అభివృద్ధికి ఫౌండేషన్ తరపున తమ వంతు అండగా ఉంటామన్నారు.

# గీత కార్మికులకు అండ గీత పనివాళ్ల సంఘం

### యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 19(ప్రభాత సూర్య):** గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అండగా ఉంటూ పోరాడే ఏకైక సంఘం గీత పనివరాల సంఘం అని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల ను చూసి ఆనాటి దొరలు భూస్వాముల ఆగడాలను చూసి చలించి 1957 గీత పనివారాల సంఘాన్ని స్థాపించి నాటి నుండి తన తదిశ్వాస వదిలేవరకు గీత పనివరాల కోసం ఎన్నో సమస్యలు పరిష్కరించిన ప్రజల మనిషి బొమ్మగాని ధర్మ బిక్షం అని కొనియాడారు. తాటి చెట్టు పై నుండి పడి మరణించిన గాయపడిన గీత కార్మికులకు చెల్లించే ఎక్స్గ్రేషియాలను వెంటనే విడుదల చేసి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వీరమల్ల యాదయ్య, పాలకుర్ల స్వామి, పెద్ద గోని విష్ణు, మొగుదాల సత్తయ్య, పాలకుర్ల యాదయ్య, పాలకూర్ల సతీష్, నీల్ల గాలయ్య, బొడిగె యాదయ్య, డాక్టర్ మారగొని వెంకటేష్, బద్దం బిక్షం,బత్తిని మల్లేష్, పాలకూర్ల జంగయ్య, మాధగోని బాలరాజు,వీరమల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 36వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు

### క్రీడాలపట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి... ఎమ్.ఎల్. ఏ. గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్చెరు జనవరి 19ప్రభాత సూర్య:** మండలం లోని నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీని సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడల పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న క్రీడాకారులకు. అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, ఇక్బాల్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఎల్లయ్య, గిరి, సంజీవ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



2 of 3

# ప్రాచీన శివాలయ మహాశివరాత్రి జాతర కరపత్రం ఆవిష్కరణ



**సంస్థాన్ నారాయణపురం,జనవరి 19( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయశీ సోమవారం మహాశివరాత్రి సందర్భంగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పాలకూరల సతీష్ గౌడ్ గౌరవ అధ్యక్షులు పాలకూర గిరి గౌడ్ వీరమ్మ కేశవులు గుప్తా పాలకూరల యాదయ్య గౌడ్ సూర్య ఉపాధ్యక్షులు ఇరుకుల సురక్షితం కొత్త గూడూరు ఇంద్రసేనారెడ్డి పాశం కృష్ణ యాదవ్ ఆలయ పూజారి రాజమౌళి పంతులు గ్రామ ప్రజలు భక్తులు చిలువేరు రమేష్ బేకరీ మారగోని డాక్టర్ వెంకటేష్ గౌడ్ పాలకూర సాయి గౌడ్ బద్దం లింగస్వామి గౌడ్ షకీలా మెట్ల యాదయ్య అచ్చిని రవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేత- మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ ప్రభాత సూర్య:** తమది రైతు పక్షపాత ప్రభుత్వమని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . సోమవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో 8 కోట్ల రూపాయల విలువచేసే వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. 2 లక్షల లోపు రుణాలున్న రైతులకు సంబంధించి 20 వేల కోట్ల రుణాలను రుణమాఫీ చేయడం జరిగిందని, అంతేకాక తాము అధికారంలోకి రాకముందు ఉన్న రైతుబంధును సైతం చెల్లించామని తెలిపారు .వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని, తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ యంత్ర పరికరాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో 8 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను సన్న, చిన్న కారు, మహిళా రైతులకు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతున్నదని, తక్కిన వారికి 40 శాతం సబ్సిడీపై వీటిని అందజేస్తున్నామని ఆయన తెలిపారు .రాష్ట్రంలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేసిన జిల్లాలలో నల్గొండ జిల్లా రెండవ జిల్లా అని, సంక్రాంతి సందర్భంగా ఖమ్మం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ముందుగా వీటిని పంపిణీ చేశారని, అనంతరం నల్గొండలో పంపిణీ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కాగా సబ్సిడీ యంత్ర పరికరాల పంపిణీలో భాగంగా బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ కం ఫర్టిలైజర్ యంత్రాలు, పవర్ వీడర్లు,,తదితర పరికరాలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా భారత్

**దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను.. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 19:** నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్?లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన--2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్?టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు.

ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్?లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్--2047' విజన్ లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్?డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు.

ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్?ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు.విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్?జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు,డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచచవతీతీచంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో ఏరులై పారుతున్న బెల్టు షాపులు






- పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు, ఇష్టారాజ్యంగా వైన్ షాపులు
- వైన్స్ షాపుల్లో పెగ్గు పోసి అమ్ముతున్న యజమానులు
- సమయపాలన లేకుండా సిట్టింగ్ రూమ్ నడుస్తున్న వైనం
- 24 గంటలు అందుబాటులో మద్యం బెల్టు షాపులు
- బెల్ట్ షాపులో రూ.20 ల చొప్పున అదనపు వసూల్లు
- అపరి శుభ్రంగా సిట్టింగ్ రూమ్ లు, వెదజల్లుతున్న దుర్గంధం
- సిట్టింగ్ రూం లలో వాష్రూమ్ లు ఏర్పాటు చేయాలని వినియోగదారుల డిమాండ్
- దౌల్తాబాద్ వైన్స్ ముందు ట్రాఫిక్ జామ్, షాపుముందే పార్కింగ్
- నిద్రావస్థలో ఆబ్కారీ అధికారులు, రెచ్చిపోతున్న వైన్ షాపుల యజమానులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 19:** హత్నూర మండలంలో మద్యం ఏరులై పారుతున్నది. కేవలం 4 వైన్ షాపులు దౌల్తాబాత్ లొ 3, వద్దేపల్లి లొ 1 ఉంటేనే మందు బాబులు ఇంతలా తాగేస్తున్నారు. ఇక మండలం లోని ప్రతి గ్రామంలో బెల్టు షాపుల్లో 24 గంటలు మద్యం దొరుకుతున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం హాయిగా సేద తీరుతున్నారు. దాంతో వైన్స్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. దౌల్తాబాద్ లొ అయితే వైన్స్ షాపుల్లో పెగ్గు పోసి మరి అమ్ముతున్నారు.దౌల్తాబాద్ లో మార్కెట్ రోజున మహిళలు వెళుతుంటే వారి దారికి అంతరాయం కలిగిస్తూ తాగి తూలుతూ ఇబ్బంది పెడుతున్న సంఘటనలు అనేకం. గతంలో సిట్టింగ్ రూమ్ లోనే మద్యం తాగుతూ చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఉదయం 6 గంటల నుండి వైన్ షాప్ పక్కన గల షాపులో మందు లభ్యం అవుతుంది. క్వార్టర్ పై 20 రూపాయల చొప్పున అదనంగా తీసుకొని ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నారు. గ్రామాలలో దాదాపు అన్ని కిరాణా షాపు, హోటలలో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి.వైన్ షాపుల్లో మైనర్స్ వచ్చిన మందు బాటిల్లు ఇస్తున్నారు. మైనర్లకు మందు అమ్మవద్దు అనే నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు వైన్ షాపుల యజమానులు. గతం లొ మద్యం మత్తులో మైనర్ బాలుడు సిట్టింగ్ రూమ్ లోనే ఓ వ్యక్తిని దారుణ హత్య చేసిన ఘటన జరిగినా కూడా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకుంటాలేరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అపరి శుభ్రంగా సిట్టింగ్ రూమ్ లు ఉండటంతో దుర్గంధం వేదజల్లుతున్నది. సరైన వాష్రూమ్ లు లేక మూత్రం వాసన వస్తున్నది. సిట్టింగ్ రూం లలో వాష్రూమ్ లు ఏర్పాటు చేయాలని వినియోగదారుల డిమాండ్ చేస్తున్న యజమానులు పట్టించు కోవడం లేదు. దౌల్తాబాద్ లొ వైన్స్ షాపు రోడ్డు పక్కనే ఉండటం వల్ల ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ అవుతున్నది. మందు బాబులు షాపుముందే పార్కింగ్ చెయ్యడమే దీనికి కారణమని తెలుస్తున్నది. ఇంత జరుగుతున్నా ఆబ్కారీ అధికారులు మాత్రం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. మరి అధికారులు ఈ బెల్టు షాపుల విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారనేది వేయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ ప్రారంభం

**గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకం.**

**టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.**

**ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులే స్వయంగా హాజరు కావాలి**

**అదనపు కలెక్టర్ మాధురి**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 19 :** గ్రామాల సర్వత్రా అభివృద్ధిలో సర్పంచ్?ల పాత్ర అత్యంత కీలకమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రజా న్యాయవ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాత్ర, పంచాయతీరాజ్ చట్టంలోని కీలక అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్?లు బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్?లు సమర్థంగా పనిచేస్తే గ్రామాలకు మంచి పేరు వస్తుందని, పంచాయతీ రాజ్ చట్టం ద్వారా సర్పంచ్?లకు కల్పించిన అధికారాలు, విధులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్, తాగునీటి సరఫరా వంటి ముఖ్య అంశాల్లో సర్పంచ్?లు చురుకుగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని శు భ్రంగా ఉంచడం, పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై అవగాహన కల్పించడం సర్పంచ్?ల ప్రధాన బాధ్యత అని చెప్పారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూలమని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా సర్పంచులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సర్పంచులు స్వయంగా మాత్రమే హాజరుకావాలని, వాటిని ఇతరులకు అప్పగించరాదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ప్రాథమిక విధులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం, గ్రామ కార్యదర్శుల బాధ్యతలపై వివరించారు. గ్రామ అవసరాలను గుర్తించి, గ్రామపంచాయతీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని క్రమపద్ధతిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ తమ స్వంత అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఆదర్శ గ్రామాల దిశగా అడుగులు వేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 613 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, ఒక్కో బ్యాచ్?కు 100 మందికి శిక్షణ అందిస్తామని జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఈరోజు నుంచి మార్చ్ 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం



**చౌటుప్పల్.జనవరి 19. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం,అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, బాలుర కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ,ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి, సీ.ఈ.సీ గ్రూపులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ బాలకృష్ణ సోమవారం పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి ప్రవేశాలు అందుబాటులో ఉండగా, మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, నాన్-మైనార్టీ విద్యార్థులకు 20 సీట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో హెచచవతీతీచసి, సీఈసీ గ్రూపులకు గాను మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు సహా) విద్యార్థులకు 60 సీట్లు, ఇతర విద్యార్థులకు 20 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంకా 6,7,8వ తరగతుల ప్రవేశాలు మైనార్టీ విద్యార్థులకు మాత్రమే కలవని స్పష్టం చేశారు. ఈ సంస్థలో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచిత వసతి సౌకర్యం, నాణ్యమైన బోధన, పోటీ పరీక్షలకు అవసరమైన సమగ్ర కోచింగ్ అందించబడుతుందని తెలిపారు. గత 2024--25 విద్యా సంవత్సరంలో జాజ మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం సంస్థ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ విధానంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం వెబ్సైట్ tgmreistetelangan. Cgg.gov.in ను సందర్శించాలని సూచించారు. అలాగే అదనపు సమాచారం కోసం 99514 48654,98668 11419 నంబర్లలో సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు.

## ఘనంగా మల్లన్న జాతర మహోత్సవం

**పటాన్చెరు జనవరి 19ప్రభాత సూర్య:** మండలంలోని ఐనోల్ మరియు రాళ్లకత్వ గ్రామాలలో అత్యంత వైభవంగా నిర్వహించిన మల్లన్న జాతర మహోత్సవంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని, మల్లన్న స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజల నుంచి మాద్రి పృథ్వీరాజ్ కి ఘన స్వాగతం లభించగా, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని తెలియజేశారు. సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో స్థానికులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

### అంగన్వాడి, పాఠశాల టాయిలెట్లు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి.. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 19:** రాబోయే వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. అంగన్వాడి భవనాలు, పాఠశాల భవనాల్లో ఇప్పటికే నిర్మించిన టాయిలెట్లను వెంటనే వాడుకలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్?లో భాగంగా గ్రామాల వారీగా సర్వే నిర్వహించి పంప్ సెట్లు, పనిచేస్తున్న బోర్‌వెల్‌ల పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. మైనర్ రిపేర్ల కోసం చెక్‌లిస్ట్ తయారు చేసి గుర్తించిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. నారాయణఖేడ్ ప్రాంతంలో ముందస్తు సర్వే నిర్వహించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని తెలిపారు. గ్రామాలలో అందుబాటులో ఉన్న అగ్రికల్చర్ బోర్లు, ఇతర నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి వేసవిలో తాగునీటి కొరత తలెత్తకుండా






ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్?స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు ఉత్పన్నం కాకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మంజూరులు వేగంగా అందించాలని, ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలలు, అంగన్వాడి భవనాలకు సంబంధించిన టాయిలెట్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, మైనర్ రిపేర్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన టాయిలెట్లను 100 శాతం వాడుకలోకి తీసుకురావాలని, అందుకు అవసరమైన నీటి సరఫరా తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద చెల్లించాల్సిన కూలీ డబ్బులను వెంటనే అందించాలని అన్నారు .అలాగే మహిళా సంఘాల భవనాలకు సంబంధించిన పూర్తి వివరాలను వచ్చే శుక్రవారం లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఎంపీడీవోలు కలిసి గ్రామాలలో జాయింట్ పరిశీలనలు నిర్వహించి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని, పాఠశాలల్లో వాడుకలో లేని టాయిలెట్ల వివరాలు, స్కావెంజర్ హాజరు వివరాలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, పీడీ డీఆర్డీఓ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, మండల పరిషత్ అధికారులు, హౌసింగ్ ఏఈలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను విచ్ఛిన్నం చేసే 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

పేదలను కొట్టి పెద్దలకు న్యాయం చేయడమే మోదీ పాలన

మోడీ సర్కారు పై భవిష్యత్లో రైతు చట్టాలకు వ్యతిరేకంగా సాగిన తరహాలో పోరాటలొస్తాయి

దేశం అంటే అంబానీ ఆదానీలు కొద్ది మంది కార్పొరేట్లు అనుకుంటున్నారా?

కార్మికులు, కర్షకుల, సామాన్య ప్రజల హక్కుల కోసం మనం కదలితే ఆపేది ఎవరు?

మోడీ ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

కార్మిక, కర్షక బహిరంగ సభలో సీఐటీయూ జాతీయ అధ్యక్షులు సుదీప్ దత్త

సంగారెడ్డిలో భారీ ప్రదర్శన.. బహిరంగ సభ

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 19:** కార్మికుల హక్కులను విచ్ఛిన్నం చేసే 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, పేదలను కొట్టి పెద్దలకు న్యాయం చేయడమే మోదీ పాలననా అని సీఐటీయూ జాతీయ అధ్యక్షుడు సుదీప్ దత్త అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం పిఎసచవతీచర్ గార్డెన్ లో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదీప్ దత్త మాట్లాడుతూ దేశం అంటే అంబానీ ఆదానీలు కొద్ది మంది కార్పొరేట్లు అనుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.






కార్మికులు, కర్షకుల, సామాన్య ప్రజల హక్కుల కోసం మనం కదలితే ఆపేది ఎవరన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెతో కళ్ళు తెర్పిస్తామన్నారు. మనం చేతబట్టిన ఎర్రజెండాకి దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన, త్యాగాలు కల్గిన చరిత్ర ఉందన్నారు. ఈ జెండాను చేతబట్టి ముందుకు సాగితే కార్మికుల, కర్షకుల సామాన్య ప్రజల హక్కుల కోసం మనమంతా కదిలితే ఎవరు ఆపలేరన్నారు.ఏ అడ్డంకులు వచ్చిన వాటిని అధిగమిస్తూ సాగిపోయే శక్తి సామర్థ్యాలు మనకే ఉన్నాయన్నారు. మన ప్రధాని నరేంద్ర మోడీ దేశం అంటే అదాని, అంబానీ ఇంకా కొంతమంది కార్పొరేట్లే అనుకుంటున్నారు. కానీ దేశం అంటే కార్మికులు, రైతులు, రైతు కూలీలు, శ్రామిక మహిళ ఇతర సామాన్య ప్రజానీకమంతా అనే విషయం పక్కన పెడుతున్నారన్నారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను తొలగించి లేబర్ కోడ్తీసుకువచ్చారు వీటి ద్వారా కనీస హక్కులు లేకుండా చేస్తున్నారు. ఒక కంపెనీలో 500 మంది వర్కర్స్ ఉంటేనే సేఫ్టీ ఆఫీసర్ ఉండాలని చట్టంలో మార్పు చేశారు ఆ విధంగా 100, 200 మంది వర్కర్స్ ఉన్న కంపెనీలలో సేఫ్టీ ఆఫీసర్ లేకుండా చేస్తున్నారు.దీని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగితే యాజమాన్యం బాధ్యత నుండి తప్పించుకునే ప్రయత్నం జరుగుతుంది. సంగారెడ్డి లోని సిగాచి పరిశ్రమలో అదే జరిగింది. ఇంతకుముందు వందమంది పనిచేస్తున్న పరిశ్రమలో ఎవరినైనా తొలగించాలంటే ప్రభుత్వ అనుమతి తీసుకోవలసిన అవసరం ఉండేది కానీ ఇప్పుడు ఈ లేబర్ కార్డు ద్వారా 300 మందికి మించి పనిచేస్తున్న పరిశ్రమకు మాత్రమే అలాంటి అనుమతి అవసరం మిగతా పరిశ్రమలకు యాజమాన్య ఇష్టానుసారంగా వర్కర్ ని తొలగించుకోవడానికి అవకాశం ఇవ్వబడిందన్నారు. 300 కన్నా ఎక్కువ మంది పనిచేస్తున్న పరిశ్రమలు చాలా తక్కువగా ఉన్నాయి. పరిశ్రమల్లో వర్కర్స్ కి ఎప్పుడంటే అప్పుడు తొలగించుకోవదానికి అవకాశం ఇచ్చారు, హెయిర్ అండ్ ఫైర్ విధానం తీసుకువచ్చారు .ఇలాంటి చట్టాన్ని మనం వ్యతిరేకించాలి దాన్ని తొలగించే వరకు పోరాటం చేయాలన్నారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగింది ఈ లేబర్ కోర్సు ప్రధాన ఉద్దేశం కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు లేకపోవడం ఈఎసచవతీతీచ పిఎఫ్ కనీస వేతనాలు వంటి సౌకర్యాలు ఈ చట్టంలో రూపొందించకుండా పెట్టుబడిదారులకు మేలు చేసే విధంగా ఈ చట్టాలను రూపొందించారని ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.. అందులో భాగంగా యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వామపక్ష పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా పథకానికి నిధులు తగ్గించి ఆ పథకం నుంచి పూర్తిగా తప్పించుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని వారు తీవ్రంగా దుయ్యపట్టారు. గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మాత్రం 60% నిధులు మాత్రమే ఇస్తామని మిగతా 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించుకోవాలని చెప్పడం పథకం నుంచి పూర్తిగా తప్పించుకోవడమేనని వారి సందర్భంగా అన్నారు.. అందులో భాగంగా గాంధీని చంపిన గాడ్సే వారసులు దేశంలో పరిపాలన కొనసాగిస్తున్నారని అందుకే మహాత్మా గాంధీ పేరును తొలగించి వీబిజి రాంజీ అని పేరును తీసుకురావడం జరిగిందని వారు అన్నారు. మల్టీ నేషనల్ కంపెనీల లాభాల కోసం జాతీయ విత్తన బిల్లు తీసుకురావడం జరిగింది.. అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు ఫలితంగా రైతులకు మరియు గృహ అవసరాలకు ఇచ్చే సబ్సిడీలు ఎత్తివేసే కుట్రలో భాగంగా రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించి వేస్తుందని వారు అన్నారు రాష్ట్రాల హక్కులను కేంద్రం గుప్పిట్లో ఉంచుకోవాలని దుర్మార్గమైన ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు ఉపాధి హామీ పథకం ప్రరుద్ధరణ రైతులకు కనీసం మద్దతు ధర కల్పించాలని లేకుంటే భవిష్యత్తులో రైతు చట్టాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు ముందుకు వస్తాయని వాటికి కేంద్ర బిజెపి ప్రభుత్వం తలవంచక తప్పదని వారి సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, సాయిలు, నాయకులు మాణిక్, రాజయ్య, మహిపాల్, యాదగిరి, ప్రవీణ్, బాగారెడ్డి, మంజుల, విద్యాసాగర్, నాగేశ్వర్ రావు, రైతు సంఘం నేతలు గొల్లపల్లి జయరాజు, రాజయ్య, భూషణం, రమేష్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నర్సింలు, అమృతమ్మ. యేసోబ్, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మంత్రి

జిల్లెల మాధవ రెడ్డి జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకం -

రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలి

పుట్టిన భూమికి ఏదో ఒక సేవ చేయాలి అనే తపన కలిగిన వ్యక్తి జిల్లెల మాధవరెడ్డి - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

జి చిన్నా రెడ్డి

డాక్టర్ మాధవరెడ్డి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సేవలు అందిస్తా - స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

నిస్వార్థ ప్రజా సేవకుడు మాధవ రెడ్డి పేరున గొప్ప టోర్నమెంట్ లు నిర్వహిస్తాం - స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో స్వర్గీయ జిల్లెల మాధవ రెడ్డి జన్మదినం, జనవరి 19న వర్ధంతిని పురస్కరించుకొని మూడు రోజులు స్వర్గీయ జిల్లెల మాధవ రెడ్డి స్మారక ఫుట్ బాల్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, స్థానిక శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతిని వెలిగించి క్రీడలు



ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నేటి సమాజంలో రాత్రికి రాత్రే సంపాదించుకొని గొప్ప వారిగా చలామణి అవుదామని అనుకుంటారు. కానీ జిల్లెల మాధవ రెడ్డి ఒక న్యూరాలజిస్టు గా ఉండి సంపాదించుకునే అవకాశాలు ఉన్న వాటిని కాదని వనపర్తి జిల్లా ప్రజలకు ఉచిత వైద్యం అందించి జిల్లా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. మాధవ రెడ్డి జీవన విధానాన్ని, వారి నిరాడంబర జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా జయన్న తిర్మలాపూర్ లో పుట్టిన తన పెద్దన్న మాధవ రెడ్డి వనపర్తి లోనే 11వ తరగతి వరకు విద్యాభ్యాసాలు పూర్తి చేసి మిగతా చదువులు హైద్రాబాద్ లో చదివి వైద్య విద్య పూర్తి చేసుకున్న అతను గొప్ప ప్రజా సేవకుడని కొనియాడారు. న్యూరాలజిస్ట్ అయినా డాక్టర్ మాధవరెడ్డి వారంలో 5 రోజులు నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తూ శనివారం ఆర్టీసీ బస్సులో వనపర్తి వచ్చి సత్య సాయిబాబ గుడిలో అప్పటికే జమ అయి ఉన్న రోగులకు ఉచిత వైద్యం అందించి తిరిగి ఆదివారం సైతం వైద్యం అందించి సాయంత్రం ఆర్టీసీ బస్సులో హైదరాబాద్ వెళ్లేవారని గుర్తు చేశారు. మాధవ రెడ్డి జీవితాన్ని వారి సేవలను చిన్నా రెడ్డి గుర్తు చేశారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ జీవితం అంటే మాధవ రెడ్డి మాదిరి ఉండాలని, వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి నిస్వార్థంగా ప్రజా సేవ చేసేందుకు నేడు నిశ్చయించుకున్నట్లు ప్రకటించారు. ఎన్ని రోజులు బతికామని కాకుండా ఎలా బతుకామన్నదే ముఖ్యమని, ప్రజలు గొప్పగా చెప్పుకునే విధంగా బతకాలన్నారు. మాధవరెడ్డి తన జిల్లా వాసిగా ఉన్నందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గొప్ప దార్శనికుడు అయిన జి. మాధవరెడ్డి పేరున గొప్ప టోర్నమెంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ మాధవ రెడ్డి పేరున ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్రీడాకారులు మంచి క్రీడ స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణకుమార్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పి.డి. సురేందర్ రెడ్డి క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

